ముచ్చెన్నెల జెండా రెపరెపలు


గురజాల కోర్టులో న్యాయమూర్తి, న్యాయవాదులు జాతీయ జెండాకు వందనం చేస్తున్న దృశ్యం


పిడుగురాళ్లలో జాతీయ జెండాను ఆవిష్కరణ చేస్తున్న న్యాయమూర్తి ప్రవళిక

గురజాల: స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక కోర్టులో జిల్లా 10వ అదనపు జిల్లా జడ్జి ప్రియదర్శిని జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి వై.శ్రీనివాసరావు, బార్ అధ్యక్షుడు కోటా శ్రీనివాసరావు పాల్గొన్నారు. రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీఓ మురళీకృష్ణ, డీఎస్పీ కార్యాలయంలో కార్యాలయంలో డీఎస్పీ జగదీష్, మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ వేముల శేషమ్మ చలమయ్య, కో ఆప్షన్ సభ్యుడు పీర్ అహ్మద్, జెడ్పీటీసీ సభ్యుడు ఆరికట్ల శ్రీనివాస రెడ్డి, సబ్ జైలులో జైలు సూపరింటెండెంట్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ ప్రశాంతి పాల్గొన్నారు. గుడ్ న్యూస్ ఇంగ్లిష్ మీడియంలో నిర్వహించిన కార్యక్రమంలో హెచ్ఎం సోఫీ, వీఎంఏఎస్ క్లబ్‌లో ప్రెసిడెంట్ పి.శివన్నారాయణ, సెక్రటరీ పలగాని చంద్రశేఖర్‌రెడ్డి, చల్లారామిరెడ్డి, వాగ్దేవి కళాశాల నందు ఉల్లి సుబ్బారావు, నవులూరి పుల్లయ్య, మద్దినేని వెంకటేశ్వర్లులు, ఎన్జీవో హోంలో హనుమంతరావు, నాగరాజు, అల్లం వాసులు, ఆక్స్‌ఫర్డు పాఠశాలలో పాపారావు , శివాని పబ్లిక్ స్కూల్‌లో హెచ్ఎం రవికుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.


రెంటచింతలలో తహసీల్దార్ మేరి కనకం

పిడుగురాళ్ల రూరల్: మండలంలోని ఊరురా, వాడవాడల స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మండలంలోని బ్రాహ్మణపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులు పలు సాంస్కృతి కార్యక్రమాలతో పాటు మహనీయుల వేషధారణలో ఆకట్టుకున్నారు. కామేపల్లి, జూలకల్లు, పందిటి వారి పాలెం, గుత్తికొండ, తుమ్మలచెరువు, పెద్ద అగ్రహారం గ్రామాలలో ఉన్న మండల పరిషత్, జిల్లా పరిషత్ పాఠశాలలో వేడుకలు నిర్వహించారు...

గీతిక సీబీఎస్ఈలో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

గీతిక సీబీఎస్ఇ స్కూల్లో చైర్మన్ తాళ్లపల్లి బాల గంగాధర్ రెడ్డి జెండా ఎగుర వేసి, మహనీయుల చరిత్రను వివరించారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ వెంకటరామిరెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సమరయోధుల త్యాగఫలమే స్వాతంత్య్రం

ఎందరో మహానుభావుల త్యాగఫలమే స్వాతంత్య్రం అని ఎంపీపీ గార్లపాటి అనసూర్య, జెడ్పీటీసీ సభ్యుడు జంగా వెంకట కోటయ్య అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం నిర్వహించారు. జాతీయ జెండాను ఎంపీపీ గార్లపాటి అనసూర్య ఎగరవేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ దయాసాగర్, పంచాయతీ ఏఈ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ తిమ్మరాజు రామకోటేశ్వర, గార్లపాటి వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

వెల్దుర్తిలో...


రెంటచింతలలో పిరమిడ్స్ ప్రదర్శిస్తున్న విద్యార్థులు

వెల్దుర్తి: ఎందరో మహానుభావుల త్యాగఫలితమే స్వాతంత్య్రమని మాచర్ల ఎంపీపీ అలుగుమల్లి సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పలు కార్యాలయాలలో జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. మండల పరిషత్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, శిరిగిరిపాడు ఆశ్రమ పాఠశాలలో మండల పరిషత్ అధ్యక్షుడు అలుగుమల్లి సంజీవరెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. గుండ్లపాడు జెడ్పీహెచ్ఎస్‌లో ఎస్ఎంసీ చైర్మన్ తోట శ్రీనివాసరావు, శిరిగిరిపాడు జెడ్పీహెచ్ఎస్‌లో ఎస్ఎంసీ చైర్మన్ తోట వెంకట గురవయ్య, కుర్రి శివారెడ్డి ఎగురవేశారు. వెల్దుర్తి పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ ఎం.సత్యనారాయణ, మండాది ఎంపీపీ...

స్కూల్‌లో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సర్పంచి శీలం సైదారెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాలకు వందనం చేశారు.

లాంచీ స్టేషన్‌లో...

విజయపురిసౌత్: స్వాతంత్య్ర వేడుకలను విజయపురి సౌత్ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పర్యాటక కేంద్రమైన లాంచీ స్టేషన్‌లో యూనిట్ మేనేజర్ వినయతుల్లా జెండాను ఆవిష్కరించారు. పోలీస్‌స్టేషన్‌లో ప్రొబేషనరీ ఎస్ఐ రమేష్, ఫిల్టర్ హౌస్‌లో డీఈ స్వరూపరాణి, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్ఎంసీ చైర్మన్ పాత్లావత్ రాంచంద్ నాయక్, హరిత రిసార్ట్స్‌లో మస్తాన్ రావు, ఏపీఆర్డీసీలో ప్రిన్సిపాల్ నయీమ్ బాను, ఏపీఆర్ జేసీలో ప్రిన్సిపాల్ సరోజిని, సోషల్ వెల్ఫేర్‌లో ప్రిన్సిపాల్ వాణి, పీటీజీ పాఠశాలలో ప్రిన్సిపాల్ మురళి కృష్ణ, క్యాంపు-1 పాఠశాలలో హెచ్ఎం మల్లికార్జునరావు, క్యాంపు-2 లో హెచ్ఎం పాల్ రాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏపీసీపీడీసీఎల్ ఏఏఓ, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.వేణు, తండ్రి గుంజా నరసింహులు జ్ఞాపకార్థం 20వేల రూపాయలను, పూర్వ విద్యార్థి బత్తెన శ్రీనివాసబాబు భార్య హైమావతి వారి తల్లిదండ్రులు మేడికుందూరి రోశయ్య, ఆదిశేషమ్మల జ్ఞాపకార్థం 11వేల రూపాయలు, రిటైర్డ్ హెడ్ మాస్టర్ టి.హరినాథ్‌బాబా భార్య సూర్యకాంతం జ్ఞాపకార్థం 5వేల రూపాయలను పాఠశాలకు అందించగా హెచ్ఎం డి.జ్యోతి గత ఏడాది 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థినులు కె.హేమలత 14 వేలు, డి.సుష్మ 12 వేలు, ఆడెపు రాజశ్వరి 10 వేలు అందజేశారు.

రెంటచింతలలో..

రెంటచింతల: స్వాతంత్య్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దొప్పలపూడి మేరి కనకం జెండా ఎగురవేశారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ సీహెచ్ నాగార్జున, ఎంపీడీఓ కార్యాలయంలో సీహెచ్ శ్రీనివాసరావు, విద్యుత్ సబ్ స్టేషన్‌లో ఏఈ షేక్ మస్తాన్‌వలి, గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం చైర్మన్ కట్టమూరి వెంకట నాగేశ్వరరావు, రెంటాల జెడ్పీ హైస్కూల్‌లో బీజేపీ నాయకులు ఇగుటూరి రాజశేఖర్‌రెడ్డి జాతీయజెండాను ఎగురవేశారు. ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల సంక్షేమ పాఠశాల విద్యార్థులు పిరమిడ్స్ ప్రదర్శించి ఆకట్టుకున్నారు. పీహెచ్‌సీ వద్ద మెడికల్ ఆఫీసర్ నర్రా కృష్ణారెడ్డి, స్థానిక సెయింట్ జోసఫ్స్ ఉన్నత పాఠశాల,వెఆర్ఎస్ హైస్కూల్లో, జెట్టిపాలెం ఏపీ మోడల్ స్కూల్లో, మిట్టగుడిపాడు కస్తూరిబా పాఠశాలలో జాతీయజెండాలను హెచ్ఎంలు ఎగుర వేశారు. కార్యక్రమాల్లో జెడ్పీటీసీ మాజీ సభ్యులు నవులూరి భాస్కర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గొంటు సుమంత్‌రెడ్డి, కన్నెగంటి హనుమంతు ఫౌండేషన్ అధ్యక్షులు ఎస్.శ్రీనివాస్, పీహెచ్‌సీ మాజీ చైర్మన్ బొడపాటి రామకృష్ణ, చిన శౌరెడ్డి పాల్గొన్నారు.


వెల్దుర్తి తహసీల్దార్ కార్యాలయం వద్ద జెండా వందనం చేస్తున్న ఎంపీపీ సంజీవరెడ్డి


విజయపురిసౌత్‌లోని లాంచీస్టేషన్‌లో జాతీయ జెండాకు వందనం చేస్తున్న దృశ్యం

త్యాగాలు మరువలేనివి

మాచర్ల: దేశ స్వాతంత్య్రం ఎంతో మంది త్యాగాల ఫలితమని అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి శ్రీనివాస్ కళ్యాణ్ అన్నారు. శుక్రవారం కోర్టు ప్రాంగణంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్య్ర సమరయోధులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏజీపీ గంగుల శ్రీనివాసయాదవ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు యల్లాల రమేష్ యాదవ్, సీనియర్ న్యాయవాదులు గట్ల సత్యనారాయణరెడ్డి, సిహెచ్.నాగిరెడ్డి, జూపల్లి శ్రీనివాసరావు, కుర్రి సాయి మార్కొండారెడ్డి, నాగెండ్ల శ్రీనివాసరావు, నర్సారెడ్డి, ఆర్.శ్రీనివాసరావు, శ్రీనివాస రెడ్డి, బత్తుల బాబూరావు, బాలజోజి, రామానాయక్, భూలక్ష్మి పాల్గొన్నారు.బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు.

రామకృష్ణ సేవా సమితి

పట్టణంలోని శ్రీశైలం రోడ్డులో ఉన్న రామకృష్ణ సేవా సమితిలో ఘనంగా వేడుకలు జరిగాయి. అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి, పీఎస్ఆర్ అంజనేయులు, మీనాక్షి కంటి ఆసుపత్రి చైర్మన్ చిరుమామిళ్ళ కృష్ణయ్య జాతీయజెండాను ఆవిష్కరించారు.

ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు

మాచర్ల: త్యాగధనుల స్ఫూర్తిని కొనసాగించాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. మహనీయుడు గాంధీ సేవలు ఎప్పటికీ మరువలేమన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్‌సాహెబ్, కమిషనర్ డి.వేణుబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో పాల్గొన్నారు. జెడ్పీహెచ్ఎస్ బాలికోన్నత పాఠశాలతో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన వెంట మార్కెట్ యార్డు చైర్మన్ రాచబోయిన మల్లేశ్వరి, గుండాల శ్రీనివాస యాదవ్, హెచ్ఎం ఉషారాణి పాల్గొన్నారు. సాయంత్రం ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమాన్ని ప్రారంభించారు.

మాచవరం మండలంలో...

మాచవరం: స్వాతంత్య్ర వేడుకల్లో భాగంగా ఎంపీడీఓ కార్యాలయంలో వైస్ ఎంపీపీ చల్లగుండ్ల లక్ష్మయ్య, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దార్ నాగవుల్లేశ్వరావు, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ శ్రీధర్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ తిరువులరావు, పీహెచ్‌సీలో వైద్యాధికారి ప్రసాద్ జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు.


అంబేడ్కర్ సెంటర్‌లో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే జేబీఆర్

పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

మాచర్ల రూరల్: పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ తాత్కాలిక అధ్యక్షులు వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణారావు, ఎస్టీఓ రామునాయక్, రామనాథశర్మ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వీరితో పాటు చంద్రయ్య, గౌస్ మొహిద్దీన్, పాపిరెడ్డి, ఈశ్వరయ్య, నరసయ్య, హరినాథ్, నారాయణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్య్ర వేడుకలు

పిడుగురాళ్ల: పట్టణంలో ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కోర్టులమూర్తి టి.ప్రవళిక జెండా ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయం, హైస్కూల్‌లో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరణ గావించి అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లను అందించటం జరిగింది. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు జెండా ఆవిష్కరణ చేశారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ మంగమ్మ జెండాను ఆవిష్కరించి, జాతీయ నాయకులు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పోలీస్‌స్టేషన్ నందు సీఐ వెంకట్రావు జెండా ఆవిష్కరణ చేశారు.

కారెంపూడిలో..

కారెంపూడి: స్వాతంత్య్ర సాధన కోసం ప్రాణాలు త్యాగం చేసిన మహనీయుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకోవాలని తహసీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీస్ స్టేషన్‌లో సీఐ టీవీ శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. ఎస్ఐ వాసు పోలీసులు పాల్గొన్నారు. శ్రీచక్ర సిమెంట్స్‌లో ప్లాంట్ ఇన్‌చార్జి రాజేంద్ర ప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

మాచర్లలో...

మాచర్ల రూరల్: పట్టణంలోని పార్కుసెంటర్, తహసీల్దార్ కార్యాలయం, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ కిరణ్, మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబు, ఎంఈఓ సురేష్, హెచ్ఎం ఉషారాణి పాల్గొన్నారు.

పట్టణంలోని లెనిన్ నగర్‌లోని కార్ప్స్ స్కూల్‌లో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం నాగేశ్వరరావు, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ఎల్‌వీ రామిరెడ్డి, స్కూల్ హెచ్ఎం లత, కార్ప్స్ ఇన్‌చార్జి అనిత, కె. పుష్పలత, అరుణ, ఉపాధ్యాయులు దయామణి, కీర్తన, షేక్ అబ్దుల్ రహీమ్ తదితరులు ఉన్నారు.

రైస్ మిల్ యూనియన్ ఆధ్వర్యంలో...

పట్టణంలోని పిల్లట్ల రోడ్డులో సీఐటీయూ ఆధ్వర్యంలో రిక్షా, రైస్ మిల్ యూనియన్ నాయకులు ఆధ్వర్యంతో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.


తహసీల్దారు కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న తహసీల్దార్ నాగవుల్లేశ్వరావు

మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలి

వైఎస్సార్ సీపీ కన్వీనర్లు మాదాల, చింత

పిడుగురాళ్ల: స్వాతంత్య్రం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను ప్రతి ఒక్కరూ స్ఫూర్తితో పనిచేయాలని వైఎస్సార్ సీపీ పిడుగురాళ్ల పట్టణ, మండల కన్వీనర్లు మాదాల కిరణ్ కుమార్, చింత సుబ్బారెడ్డి తెలిపారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శుక్రవారం స్వాతంత్య్ర దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత జాతీయ నాయకులు చిత్ర పటాలతో పాటు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాతో పాటు పార్టీ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ కౌన్సిలర్లు గుర్రం అప్పిరెడ్డి, షేక్ అబ్దుల్లా, కత్తెరపు వాసుదేవరెడ్డి, షేక్ సైదావలి, గురజాల నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు బోలినేడి సాంబశివరావు, బీసీ సెల్ పట్టణ కన్వీనర్ కందులూరి శివయ్య, యూత్ పట్టణ కన్వీనర్ మందా సునీల్, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు సయ్యద్ జబీర్, మాజీ మండల కన్వీనర్ చల్లా పిచ్చిరెడ్డి, మైనార్టీ సెల్ పట్టణ కన్వీనర్ షేక్ బచ్చా మేస్త్రీ, జిల్లా యూత్ సెక్రెటరీ ఇల్లూరి వెంకట రామిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు మందా డానియల్, బత్తుల ఆంజనేయలు, నాయకులు ఎండీ అలీమ్, షేక్ జానీబాబు, దర్యావలి, ఇల్లూరి వెంకయ్య, సడబొంగు అరుణ, దేవళ్ల నాగరాజు పాల్గొన్నారు.


పిడుగురాళ్ల లోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న నాయకులు


మున్సిపాలిటీ వద్ద మాట్లాడుతున్న చైర్మన్ మదార్‌సాహెబ్

మహనీయుల త్యాగాలు మరువలేం


దాచేపల్లిలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న అధికారులు


నగర పంచాయతీ కార్యాలయంలో వేడుకల్లో పాల్గొన్న చైర్ పర్సన్ కొప్పల సుబ్బమ్మ

దాచేపల్లి: మహనీయుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్రం వచ్చిందని దాచేపల్లి నగర పంచాయతీ చైర్ పర్సన్ కొప్పుల సుబ్బమ్మ అన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మండల వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దాచేపల్లి నగర పంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండాను చైర్ పర్సన్ సుబ్బమ్మ ఎగరవేశారు. ముత్యాలపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ లో జెడ్పీటీసీ మూలగుండ్ల ప్రకాష్ రెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కందుల జాను, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జి.శ్రీనివాస్ యాదవ్, పోలీస్ స్టేషన్ సీఐ భాస్కర్, మైనింగ్ కార్యాలయంలో మైనింగ్ ఏడీ ప్రకాష్ కుమార్, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏడీ వీరేశ్వరరావు జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమాల్లో ఎంపీడీఓ వీరయ్య, కమిషనర్ జి.వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్లు షేక్ ఖాదర్ బాషా, కొమరబత్తిన విజయ్ కుమార్ పాల్గొన్నారు.

స్వాతంత్య్ర స్ఫూర్తితో పనిచేయాలి


జాతీయ జెండాను ఎగరవేస్తున్న డాక్టర్ అశోక్ కుమార్

పిడుగురాళ్ల రూరల్: ప్రతి భారతీయుడు గర్వించే రోజు పండుగ స్వాతంత్య్ర దినోత్సవం అని వైఎస్సార్ సీపీ వైద్యుల విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ అన్నారు. పిడుగురాళ్ల మండలం, గుత్తికొండ నల్లమల అటవీ ప్రాంతంలోని భరతమాత దేవాలయాన్ని శుక్రవారం దర్శించుకున్నారు. జాతీయ జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో దేవాలయ నిర్వాహకులు గోవర్ధనమ్మ, గుత్తికొండ సర్పంచి కుంభ అచ్చయ్య, ఉప సర్పంచి గోవిందు, గుత్తికొండ బిలం ఆలయ వైస్ చైర్మన్ నల్లబోలు శివ, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ సాంబశివరావు, వాల్ నాయక్, మేఘ నాయక్, సైదా వలి, కొత్త శ్రీనివాసరావు, ప్రసన్నకుమార్, పెద్ద వెంకట నరసయ్య,యలమందరెడ్డి, నరేంద్ర, ఆనంద్ పాల్గొన్నారు

క్లుప్తంగా

విద్యార్థులకు నగదు అందజేత

దాచేపల్లి: మండలంలోని ముత్యాలంపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహం, లైబ్రరీ పుస్తకాలను శుక్రవారం పంపిణీ చేశారు. ఏడాది జరిగిన పదో తరగతి పరీక్షల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన అలవాల రాంసాయి హరీష్ రెడ్డి, మద్దరపు అక్షయ, కూడలి ప్రసన్న లక్ష్మిలకు నారాయణపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు మందపాటి రమేష్ రెడ్డి అందించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు మూలగొండ్ల ప్రకాష్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు ఆర్‌వీ సుబ్బారావు, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు బళ్ళ శ్యాంకుమారి, ఉపాధ్యాయులు లంకె వాసుదేవరావు పాల్గొన్నారు.

మహిళల సంక్షేమమే లక్ష్యం

ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు



పిడుగురాళ్ల: మహిళల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం స్త్రీ శక్తి పథకాన్ని శుక్రవారం ప్రారంభించిందని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పేర్కొన్నారు. పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచిత ప్రయాణ కార్యక్రమాన్ని ప్రారంభించటం జరిగిందన్నారు. అనంతరం జెండా ఊపి ఆర్టీసీ బస్సులను ప్రారంభించారు.

అందరికీ సంక్షేమ ఫలాలు

దాచేపల్లి: సంక్షేమ అభివృద్ధి ఫలాలను అందరికి అందిస్తామని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. నారాయణపురంలోని జలవనరుల శాఖ కార్యాలయం ఎదుట నూతనంగా ఏర్పాటు చేసిన షాపులను శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు తోట వెంకటేశ్వర్లు, బెల్లంకొండ బద్రి, నర్రపుల్లయ్య, తంగేళ్ల శ్రీనివాసరావు, వేముల తిరుమలకుమార్, షేక్ హాసన్ అహ్మద్, నాయబ్ అబ్దుల్లా, నెల్లూరి రామకోటయ్య పాల్గొన్నారు.

రెంటాల హైస్కూల్‌కు మైక్రోస్కోప్ వితరణ

రెంటచింతల: మండలంలోని రెంటాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బీజేపీ నాయకులు ఇగుటూరి రాజశేఖరరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యులు నవులూరి భాస్కర్‌రెడ్డితో కలసి శుక్రవారం మైక్రోస్కోప్‌ను అందజేశారు. కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం నాగభారతి, ఎంపీపీ పాఠశాల హెచ్ఎం వెన్నా బుచ్చిరెడ్డి, ఉపాధ్యాయులు గుజ్జుల లింగారెడ్డి, సుబ్బారావు, మల్లికార్జున రావు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు



మాచర్ల: స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మాచర్ల పట్టణంలో పలు కార్యాలయాల్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. అందులో భాగంగా మాచర్ల డివిజనల్ విద్యుత్ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఎస్.సింగయ్య ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం 11 మంది డివిజన్ పరిధిలోని ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు, మెమెంటోలు అందించి ఘనంగా సత్కరించారు. పీడబ్ల్యూడీ కాలనీలో ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ కార్యాలయంలో ఈఈ ఆధ్వర్యంలో పలువురు ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించారు.

వివిధ కార్యాలయంలో...

పట్టణంలోని పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ కార్యాలయం వద్ద సీఐ వెంకటరమణ, మాచర్ల పట్టణ సీఐ కార్యాలయం వద్ద ఈఈ ప్రభాకర్‌రావు, వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద ఏడీఏ జగదీష్‌రెడి, ఆర్టీసీ డిపో వద్ద డీఎం బత్తుల వీరాస్వామి, ఎంఈఓ కార్యాలయం వద్ద అల్లి సురేష్, హౌసింగ్ డీఈ నాయక్, పట్టణంలోని కృష్ణవేణి జూనియర్ కాలేజి, ప్రతిభా, పల్నాడు, ఎస్‌వీఆర్, చక్రధర్, శ్రీహర్ష విద్యాసంస్థలు, కిడ్స్, ఆక్స్‌ఫర్డ్, జిల్లా బాలికోన్నత పాఠశాల, వాణి విద్యానికేతన్, జెనిత్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రైవేటు సంస్థలు పలువురు ఆర్‌టీఓ శేషరెడ్డి, బీఎస్ఎన్ఎల్ రాజేంద్ర జెండాలను ఆవిష్కరించారు.

ప్రత్యేక అలంకరణలో కనక దుర్గమ్మ



పిడుగురాళ్ల: శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని శుక్రవారం నాడు పట్టణంలోని పలు దేవాయలాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని భావనీ నగర్‌లోని కనక దుర్గమ్మను ఆలయ అర్చకులు ప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. హాజరైన భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

అంకాలమ్మకు బోనాలు

కారెంపూడి: వీర్ల అంకాలమ్మ బోనాల ఉత్సవం కారెంపూడిలో శుక్రవారం వైభవంగా జరిగింది. వందలాదిగా మహిళలు బోనాలతో అమ్మవారి గుడి చుట్టూ ప్రదక్షిణలు చేశారు.

మరియతల్లి విగ్రహంతో గ్రామోత్సవం

రెంటచింతల: జన్మపాపము లేని పునీతురాలైన కన్య మరియతల్లి భూ మండలానికి రాణిగా.. దేవమాతగా.. మోక్షరాణిగా కొనియాడబడుతుందని యహోవా దేవుడు ఆజ్ఞాపించాడని కానుకమాత చర్చి విచారణ గురువు రె. ఫాదర్ వైల్. మర్రెడ్డి అన్నారు. శుక్రవారం మరియతల్లి మోక్షారోహణం పండుగ మహోత్సవం పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో ఆయన భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. క్రీస్తు ప్రభువును అనుసరించిన మొట్టమొదటి తొలి క్రైస్తవురాలు పవిత్ర తల్లి మరియతల్లి అన్నారు. తొలుత మరియతల్లి విగ్రహంతో భక్తి గీతాలను ఆలపిస్తూ... జపమాలను చెబుతూ గ్రామోత్సవం నిర్వహించారు.

వాసవి మాతకు ప్రత్యేక పూజలు

దాచేపల్లి: శ్రావణ మాసం సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో భక్తులు కుంకుమ పూజలు నిర్వహించారు. అమ్మవారిని ద్రాక్ష, జామ పండ్లతో ప్రత్యేకంగా అలంకరణ చేశారు. అనంతరం భక్తులు పూజలు నిర్వహించి అమ్మవారి ప్రసాదాలు స్వీకరించారు. అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని గ్రామ పురవీధుల్లో ఊరేగించారు.

టీడీపీ నాయకులే జాతీయ జెండా ఎగుర వేశారు..

- స్థానిక వైఎస్సార్ కౌన్సిలర్లకు ఆహ్వానం లేదు
- పట్టణ 5వ సచివాలయ అధికారుల నిర్లక్ష్యం

పిడుగురాళ్ల: స్థానిక ప్రజా ప్రతి నిధులకు ఆహ్వానం ఇవ్వకుండా సచివాలయం అధికారులు టీడీపీ నాయకులతో జాతీయ జెండాను ఆవిష్కరింపజేశారు. పట్టణంలోని 5వ సచివాలయం వద్ద శుక్రవారం టీడీపీ స్థానిక నాయకుడు అమీర్ అలీ జెండా ఎగురవేశారు. ఐదో సచివాలయ పరిధిలో 8, 10 వార్డులు వస్తాయి. . 8వ వార్డు కౌన్సిలర్ గుర్రం అప్పిరెడ్డి, 10వ వార్డు కౌన్సిలర్ షేక్ తహర భాను ఇద్దరు వైఎస్సార్ సీపీ కౌన్సిలర్లు కావడంతో ఎటువంటి ఆహ్వానం ఇవ్వలేదు. అయితే టీడీపీకి చెందిన నాయకులు అమీర్ అలీ, సత్తిరాజు శ్రీనివాసరావులు ఆయా వార్డులకు టీడీపీ తరపున ఇన్‌చార్జిలుగా ఉన్నారన్న కారణంతో వారితో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ విషయమై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని కౌన్సిలర్లు తెలిపారు. ఈ విషయమై 5వ సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ వీరబ్రహ్మంను సాక్షి వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ 8వ వార్డు కౌన్సిలర్ గుర్రం అప్పిరెడ్డికి ఫోన్ చేశానని, 10వ వార్డు కౌన్సిలర్ తహర భాను భర్త అబ్దుల్లాకు ఫోన్ చేశాను వారు స్పందించలేదని పేర్కొన్నారు. అయితే వారికి అధికారికంగా లిఖితపూర్వకంగా ఆహ్వానం అందించలేదు అని కౌన్సిలర్లు పేర్కొన్నారు.

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

నా క్లయింటు అయినటువంటి తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, రాయపోల్ గ్రామ వాస్తవ్యులు షేక్ మొహిస్సాగారి కుమారుడు షేక్ ఇబ్రహీమ్ వారి తరఫున తెలియజేయునది ఏమనగా నా క్లయింటునకు పల్నాడు జిల్లా, దుర్గి మండలం, కోలగుట్ల గ్రామ డి.నెం. 297/Bరులో య 0.91 సెంట్లు మెరక భూమి కలదు. ఈ స్థిరాస్తి తాలూకా ఒరిజినల్ డాక్యుమెంట్ నెం. 709/2012 (మాచర్ల సబ్ రిజిస్ట్రార్) గలది. ది : 08-06-2025న తెలంగాణలో అనజాపూర్ గ్రామం నుండి తారామతిపేట్ వెళ్ళుచుండగా దారిలో పోయినది. కావున ఈ డాక్యుమెంట్ ఎవరికైనా దొరికినట్లయితే వారు ఈ క్రింది ఇవ్వబడిన నెంబర్లకు ఫోన్ చేసి మాకు తెలియజేయగలరు. ఎవరైనా ఈ దస్తావేజుకు సంబంధించిన ఎటువంటి లావాదేవీలు జరిపినచో మేము తీసుకొను చట్టపరమైన చర్యలకు బాధ్యులగుదురనియు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

G V Ramana, Advocate
D.No.13-2-50, 1st Line,
Gunturivarithota, Guntur-522001.
Cell No. 98482 31931
నా క్లయింటు Cell No. 8185969795

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, విహారంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణం, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
90100 01840 (పిడుగురాళ్ల, మాచర్ల)
Office mail : sakshigntadvt@gmail.com